# సర్కార్ బడులకు ఫ్రీ కరెంట్



**హైదరాబాద్ పెన్ పవర్:**టీచర్స్ డే సందర్భంగా విద్యాసంస్థలకు గుడ్‌న్యూస్ చెప్పింది తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఫ్రీకరెంట్ ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

సర్కార్ బడులకు ఉచిత కరెంట్ ఇస్తామని ఇటీవల ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి..ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఫ్రీ కరెంట్ ఇస్తామని గురువారం (సెప్టెంబర్5,2024) ప్రకటించారు.


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 పేజీలు 8




# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో...
# ఘనంగా గురు పూజోత్సవం వేడుకలు

- **ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గౌతమ్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు..**
- **జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సంబరాలు..**
- **గురువు యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవం..**

-2లో



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయుల ప్రాముఖ్యత విద్యార్థులకే కాకుండా, అందరికి తెలియాలనే ఉద్దేశ్యంతో గురు పూజోత్సవాన్ని జరుపుకుంటారని, విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు.. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి కలెక్టర్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు..



# వైద్యంఅందక ఇద్దరు కొడుకులు మృతి..
# 15 కిలోమీటర్లు.. భుజాలపై మోస్తూ..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏంటీ దుస్థితి.. అత్యంత హృదయ విదారక ఘటన..టెక్నాలజీతో దూసుకుపోతున్నాం..గ్రహాలు చుట్టి వస్తున్నాం..అయిన అడ్వాన్స్‌డ్ టెక్ ప్రపంచంలో వైద్యం అం దక ఇద్దరు చిన్నారులు మృతి..కనీసం మృతదేహాలను తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో లేని దయనీయ దుస్థితి.. ఇద్దరు కొడుకులు మృత్యువాత పడి పుట్టెడు దు:ఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు.. వారి మృతదేహాలను భుజాలపై

-2లో



# బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో కొత్త రూల్స్..

**హైదరాబాద్ పెన్ పవర్:**మరో రెండు రోజుల్లో గణేష్ పండుగ..హైదరాబాద్ నగరంలో గణేష్ ఉత్సవాలకు ఫేమస్.. ఖైరతాబాద్ బడా గణేష్, బాలాపూర్ గణేషుని లడ్డూ మరీ ఫేమస్..ఇప్పటికే ఖైరతాబాద్ గణేషుని తయారీ దాదాపుగా పూర్తయింది.





మరోవైపు బాలాపూర్ గణేషుడు కూడా నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నారు.బాలాపూర్ గణేషుని ఈ సారి అయోధ్య రామాలాయం నమూనాతో ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు బాలాపూర్ గణేషుడు లడ్డూ కొత్త నిబంధనలతో వేలం వేయనున్నారు నిర్వాహకులు. ప్రతియేటా బాలాపూర్ గణేషుని లడ్డూని వేలంలో దక్కించుకునేందుకు వేలాదిమంది భక్తులు పేరును నమోదు చేసుకుంటారు. 1980లో

-3లో

# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో.. ఘనంగా గురు పూజోత్సవం వేడుకలు..





- మొదటి పేజి తరువాయి
డా.సర్వేపల్లిరాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి వారికి నచ్చిన ఉపాధ్యాయులను రోల్ మోడల్‌గా భావించి వారి భాష, ఆహార్యాన్ని, నడవడికను అనుసరిస్తూ ఉంటారని, అందుకే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా వ్యవహారించాలని కలెక్టర్ అన్నారు.

### విద్యార్థుల జీవితాలు సన్మార్గంలో పయనింపజేసేది ఉపాధ్యాయులే..

గురువు యొక్క ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు బాగు పడాలంటే.. మీరు ఇచ్చే ఫలితాలు ర్యాంకులతోనో, మార్కులతోనో కాకుండా..! వారి జీవితాలను సన్మార్గంలో మలిచేలా ఉండాలని కలెక్టర్ అన్నారు.. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వర్తిస్తూ, విద్యార్థులకు స్ఫూర్తిని అందించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ముందుగా అందరికి గురుపూజా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ యొక్క ప్రధాన మైన పాత్ర ఉంటుందన్నారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి జిల్లా కలెక్టర్ కు, అదనపు కలెక్టరుకు జ్ఞాపికను అందజేసారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో కలెక్టర్ సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు





# వైద్యంఅందక ఇద్దరు కొడుకులు మృతి..15 కిలోమీటర్లు.. భుజాలపై మోస్తూ..

- మొదటి పేజి తరువాయి
మోస్తున్న మనసు కలచివేసే దారుణ పరిస్థితులు మరోవైపు.. మహారాష్ట్రలో ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. మహారాష్ట్రలోని అహేరీ తాలూకాకు చెందిన ఓ జంటకు ఇద్దరు కొడుకులు. జ్వరంతో బాధపడుతున్న ఆ ఇద్దరి చిన్నారులను ఆస్పత్రిలో తీసుకెళితే వైద్యం అందక చనిపోయారు.. కనీసం మృతదేహాలను తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యం కూడా లేకపోవడంతో ..ఆస్పత్రి నుంచి 15 కి.మీలు దూరంలోని గడ్చిరోలిలోని వారి గ్రామానికి ఇద్దరు కొడుకుల మృతదేహాలను భుజాలపై మోసుకొని వెళ్లారు ఆ జంట.

10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఇద్దరుద్ద మైనర్ బాలుర మృతదేహాలను వారి భుజాలపై వేసుకుని, బురదతో కూడిన అటవీ మార్గం గుండా వెళుతున్న ఆ జంట వీడియోను అసెంబ్లీలో ప్రతిపక్ష నేత విజయ్ వాడెట్టివాట్టిర్ ప్రదర్శించారు. ఇద్దరు తోబుట్టువులు

జ్వరంతోబాధపడుతున్నారు..కానీ వారికి సకాలంలో చికిత్స లభించలేదు. రెండు గంటల వ్యవధిలో వారి పరిస్థితిస్థి క్షీణించింది. తరువాతి ఒక గంటలో ఇద్దరు అబ్బాయిలు చనిపోయారు "అని వాడెట్టివాట్టిర్ విషాదానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ఇద్దరు మైనర్ల మృతదేహాలను వారి గ్రామానికి తరలించడానికి కూడా అంబులెన్స్ లేదు. తల్లిదండ్రులు వర్షంలో బురద మార్గం గుండా 15 కిలోమీటర్లు నడవవ లసి వచ్చిందన్నారు. గడ్చిరోలి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకుస్థ సంబంధించిన భయంకరమైన వాస్తవం గురువారం (సెప్టెంబర్ 5, 2024) వెలుగులోకి వచ్చిందన్నారు విజయ్.

# బౌరంపేట్ ప్రాథమిక పాఠశాలలో..ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు..

## ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి..





**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు.. కృష్ణారెడ్డి మాట్లాడుతూ పూర్వ ఉపాధ్యాయులైన భారత మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని. గురువులేని విద్య వ్యర్థం అంటూ..! ఎవరైనా ఎంతటి స్థాయికి ఎదగాలన్నా దానికి ఉపాధ్యాయులు నేర్పిన ఉత్తమ పాఠాలేనని కొనియాడారు.. వారు ఆశించేది కేవలం తన దగ్గర విద్యనేర్చుకున్న విద్యార్థి ఉన్నత స్థాయికి చేరాడంటే అంతకుమించి ఆనందం వారికి ఇంకొకటి ఉండదని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ప్రభావతి, ఉన్నత పాఠశాల పధానోపాధ్యాయులు రాంరెడ్డి, జయేశ్వర్ ఎస్ ఎంసి వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి పాల్గొన్నారు..

# బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో కొత్త రూల్స్..

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటైన బాలాపూర్ గణేష్ ఉత్సవకమిటీ..1994 నుంచి లడ్డూ వేలం పాట పాడుతున్నారు. కొలను మోహన్ రెడ్డి అనే రైతు బాలాపూర్ గణేషుని లడ్డూను దక్కించుకున్నారు. ఆ తర్వాత వేలం ఆనవాయితీగా ప్రతీ సంవత్సరం సాగుతోంది. గతేడాది 2023లో రూ. 27 లక్షలకు వేలం పాడారు. దయానంద్ రెడ్డి అనే భక్తుడు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. గతేడాది వరకు బయటి వ్యక్తులు మాత్రమే డిపాజిట్ చేసేవారు.. అయితే ఈ సారి బాలాపూర్ గ్రామ ప్రజలతోపాటు అందరూ గతేడాది లడ్డూ వేలం విలువ రూ. 27 లక్షలను వేలానికి ఒకరోజు ముందు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు.. అలా డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకున్నాకే.. వేలం పాల్గొనాలని చెబుతున్నారు. బాలాపూర్ లడ్డూకు ఓ ప్రత్యేకత ఉంది. బాలాపూర్ లడ్డూ పొందేందుకు భక్తులు ఎందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తారంటే..ఈ లడ్డూను సొంత చేసుకున్నవారు పొలాల్లో, బావుల్లో ఇతర ప్రదేశాల్లో చల్లుకోవడం వల్ల వృద్ధి జరుగుతుందని భక్తుల నమ్మకం. మొదటి బాలాపూర్ వినాయకుని లడ్డూని స్థానిక రైతులు ఎక్కువగా వేలం పాడేవారు. కాలానుగుణంగా వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు బాలాపూర్ లడ్డూ వేలంలో పాల్గొని ఎంత సొమ్మైనా సరే చెల్లించి లడ్డూను దక్కించుకునేందుకు సిద్ధపడు తున్నారు. అంత ప్రాముఖ్యత ఉంది బాలాపూర్ గణేషుని లడ్డూకు...ఈ సారి రూ. 27 లక్షలు ముందుగానే డిపాజిట్ చేసి ఎవరు లడ్డూను దక్కించుకుంటారు వేచిచూద్దాం.

# విజయ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం




**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 5**
విజయ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఒక చిరస్మరణీయ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సాంప్రదాయ గురు వందన కార్యక్రమం ద్వారా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె. రాజేశ్వర్ డైరెక్టర్ కె. వీణ , ప్రిన్సిపాల్ డి. వెంగబాబు హాజరై వేడుకల నిర్వహణలో పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించారు.విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం అభిమానానికి ప్రతీకగా ప్రార్ధనలు చేసి, గురు వందనం చేస్తూ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు అంకితం చేసిన నృత్యంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి గర్వం మరియు కృతజ్ఞతా భావాన్ని మిగిల్చింది, ఇది విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఒక ప్రతిష్టాత్మకమైన రోజుగా మారిందని వారు తెలిపారు





# సెరినిటి పాఠశాల లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**మేడ్చల్ జిల్లా  బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 5**
మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దిటం లో
 గురువు కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం జరుపుకోవడం అదృష్టం అని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ,ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు...సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు...ఆయనెవరో కాదు మనందరికీ విద్యాబుద్ధులు నేర్పే గురువు.అందుకే మన సమాజంలో అమ్మ నాన్న ల తర్వాత స్థానం గురువు లకు ఇచ్చారు.శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే....గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు.
అందుకే పెద్దలు మాతృదేవోభవ.. పితృదేవోభవ.... ఆచార్య దేవోభవ అన్నారని తెలియజేశారు.గురువులందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల లోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఆదివాసీ మహిళపై దాడి అమానుషం

**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 5:** ఆదివాసీ మహిళపై జరిగిన దాడి అమానుషమని బిజెపి నాయకులు అన్నారు.కొమురం భీం జిల్లాలో గిరిజన మహిళపై అత్యాచార ఘటనపై మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపల్ చౌరస్తాలో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీ మహిళపై అత్యాచార యత్నం హేయమైన చర్య అన్నారు. ఘటనపై ప్రభుత్వం, పోలీసులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఆడబిడ్డలకు అండగా లేని ప్రభుత్వం దండగ అని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మహిళలకు ఏదీ అభయ హస్తం, హస్తం హటావో, భేటీ బచావో అంటూ నినాదాలు చేశారు. మహిళపై జరిగిన ఘటనలో నిందితున్ని ఉరి తీయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మేడ్చల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గాలి సంపత్ యాదవ్, కౌన్సిలర్ లక్ష్మి, నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బుధవరం వేణు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు పద్మ మహేశ్వర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రెటరీ సుజాత నాయక్, సంధ్యారెడ్డి , దమ్మాయిగూడ మహిళా మోర్చా ప్రెసిడెంట్ రొటం ప్రశాంతి సువర్ణ , శైలజా వివిధ మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని నిరసన చేశారు.



## మేడిగడ్డ కేసు.. కేసీఆర్, స్మితాసబర్వాల్‌కు కోర్టు నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం కేసీఆర్, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 17న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం వల్ల ప్రజా ధనానికి భారీ నష్టం వాటిల్లిందని భూపాలపల్లి వాసి రాజలింగ మూర్తి జిల్లా కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన కోర్టు గతంలో మాజీ సీఎం కేసీఆర్ సహా మరో ఏడుగురు మందికి నోటీసులు పంపింది.
నోటీసులు అందుకున్న వారిలో మాజీ మంత్రి హరీష్ రావు , మెగా కృష్ణారెడ్డి, రజత్ కుమార్, ఎల్ అండ్ టి ఎండి సురేష్ కుమార్ , ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు హరి రామ్, శ్రీధర్ తరపున న్యాయవాదులు మెమో ఆఫ్ అప్పీయరెన్స్ దాఖలు చేశారు. అయితే కేసీఆర్, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కోర్టుకు హాజరుకాలేదు. దీంతో అక్టోబర్ 17న విచారణకు హాజరు కావాలంటూ భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి కేసీఆర్,స్మితా సబర్వాల్ కు సమన్లు జారీ చేసింది.

## త్వరలో 6 వేలకు పైగా పోస్టులతో మరో డీఎస్సీ




**హైదరాబాద్ పెన్ పవర్:**త్వరలో 6 వేలకు పైగా పోస్టులతో మరో డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఇప్పటికే 11 వేల 62 పోస్టులకు డీఎస్సీ నిర్వహించాం మరో వారం రోజుల్లో ఫలితాలు రిలీజ్ చేస్తామని తెలిపారు. 30 వేల మంది టీచర్లకు ప్రమోషన్ లు ఇచ్చాం..45 వేల మందికి ట్రాన్స్ఫర్ లు చేశామని చెప్పారు భట్టి. టీచర్స్ డే సందర్భంగా రవీంద్ర భారతిలో నిర్వహించిన గురుపూజోత్సవానికి చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఇందిరమ్మ రాజ్యంలో మొదట టీచర్లకే ప్రాధాన్యం ఇచ్చామన్నారు. విద్యావ్యవస్థలో ఏ మార్పులు వచ్చినా మొదట స్వాగతించేది టీచర్లేనన్నారు భట్టి. గురువులు అభ్యుదయభావంతో ఆలోచించినప్పుడే..సమాజం మంచిమార్గంలో వెళ్తుందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అమ్మ ఆదర్శ పాఠశాలలకు 667 కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేయాల్సింది గురువులేనన్నారు. విద్యార్థులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం, పారిశ్రామిక వేత్తలతో కూడిన సమన్వయ కమిటీ ద్వారా సిలబస్ తయారు చేస్తున్నామని తెలిపారు. 63 ఐటీఐ కేంద్రాలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాలుగా మారుస్తున్నామన్నారు భట్టి. ఉస్మానియా వర్సిటీని 10 ఏళ్ళు గాలికి వదిలేశారు. ఈ సారి ఉస్మానియా వర్సిటీ లో మౌలిక వసతుల కోసం 100 కోట్లు కేటాయించామన్నారు.

# దేశాన్నిమంచి మార్గంలో నడిపే సత్తా టీచర్లకే ఉంది: ఎంపీ వంశీకృష్ణ



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశాన్ని మంచిమార్గంలో నడిపే సత్తా కేవలం ఉపాధ్యాయులకే ఉందన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ. మంచి గురువు వల్లే మంచి వ్యక్తులు తయారవుతారని చెప్పారు. ఓ మనిషి జీవితంలో గురువు పాత్ర చాలా ముఖ్యమైనదని చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని అతిపెద్ద వేడుకగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉన్నత లక్ష్యాలకు చేరాలంటే చదువే ఏకైక మార్గమని చెప్పారు. జగిత్యాల కలెక్టరేట్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు వంశీకృష్ణ
దేశంలో ఒక గురువు సెల్ఫ్ సాక్రిఫై జాబ్ అని వంశీకృష్ణ అన్నారు. ఒక విద్యార్థి తన గోల్ తో ముందుకు సాగాలంటే గురువుతోనే సాధ్యమవుతుందన్నారు. కాకా వెంకటస్వామి చదువే బలం, చదువు ఉంటే ఏదైనా సాధ్యమవుతుందని చెప్పారన్నారు. హైదరాబాద్ లో బీఆర్ అంబేద్కర్ కాలేజీలో బడుగు, బలహీన వర్గాల వారికి ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. సంవత్సరానికి 5వేల మంది పిల్లలను చదివిపిస్తున్నామని చెప్పారు. బడుగు బలహీన వర్గాలను పైకి తేవడానికి ఆయుధం కేవలం ఒక చదివేనని, అది గురువులతో సాధ్యమవుతుందన్నారు. స్త్రీలను, మహిళలను గౌరవించడం పిల్లలకు చిన్నప్పటినుంచి చెప్పాలన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో అక్రమ కట్టడాలు నేలమట్టం



**హైదరాబాద్ పెన్ పవర్:**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. మున్సిపాలిటీ పరిధిలోని చెరువుల కబ్జాలపై స్థానికులు కలెక్టర్ శ్రీహర్షకు కంప్లైట్ చేశా రు. స్పందించిన కలెక్టర్ చెరువు ఆక్రమణలపై అధికారులతో సర్వే చేయించారు.
మున్సిపల్ కమిషనర్ నివేదిక ఆధారంగా బఫర్ జోన్ లో నిర్మాణాలను గుర్తించారు. గురువారం (సెప్టెంబర్ 5, 2024) తెల్లవారుజాము నుంచి పట్టణంలోని బంధంపల్లి, రంగంపల్లి చెరువు కబ్జాచేసి నిర్మించిన కట్టడాలను జేసీబీతో కూల్చివేశారు.

## టాలీవుడ్‌లో మహిళలకు రక్షణ .. కమిషన్ వేయాలని సీఎం రేవంత్‌కు మంచు విష్ణు రిక్వెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**మలయాళ ఇండస్ట్రీలో రిటైర్డ్ జడ్జి హేమ కమిటీ దరూపొందించిన నివేదిక ప్రకంపనలు సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే..మలయాళ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని హేమ కమిటీ నివేదిక వెల్లడించింది. ఈ కమిటీకి చాలా మంది మద్దతు ప్రకటించారు. టాలీవుడ్ నుంచి ఇప్పటికే నటి సమంత హేమ కమిటీ రిపోర్ట్ ను స్వాగతించారు. లేటెస్ట్ గా మా అధ్యక్షుడు మంచు విష్ణు హేమ కమిటీని సపోర్ట్ చేస్తూ టాలీవుడ్ లో కూడా కేరళ తరహాలో ఓ కమిటీ వేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.
టాలీవుడ్ లో మహిళల సేఫ్టీ ,రక్షణను మరింత మెరుగుపర్చడానికి వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మంచు విష్ణు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంచు విష్ణు తన ఎక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. కెమెరా ముందు వెనుక అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి తాము ప్రాధాన్యత ఇస్తామన్నారు.



టాలీవుడ్ అభివృద్ధికి మా ఎప్పుడు కట్టుబడి ఉందన్నారు. మహిళల భద్రత, సాధికారత కోసం ప్రతి ఒక్కరి సలహాలు సూచనలు తీసుకుంటామని తెలిపారు విష్ణు.

# ఈ చిట్కా తెలియక ఎంత కష్టపడ్డాం : వెల్లుల్లిని నెయిల్ కట్టర్ తో ఇలా ఈజీగా తీయొచ్చు..!

**హైదరాబాద్ పెన్ పవర్:**మనం వంటలు చేసేటప్పుడు కట్ చేసుకోవడమే కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. కూరగాయలు అన్ని కట్ చేసుకోవడం, పచ్చిమిర్చి, వెల్లుల్లి సైతం మొత్తం అన్నిటినీ కట్ చేసుకుని పెట్టుకోవడం చాలా టైం తీసుకుంటుంది కదా...! ముఖ్యంగా వెల్లుల్లి పై తొక్క తీయడం అంటే సమయం ఎక్కువ తీసుకుంటుంది. కొత్త టెక్నిక్ ను ఉపయోగించి త్వరగా.. తేలిగ్గా వెల్లులంలి పొట్టు తీయవచ్చు.

ఇది నిజమండి. దీనిలో ఏ సందేహం లేదు పైగా పెద్ద కష్టము కాదు. ఎంతో ఈజీగా మీరు కూడా చేయొచ్చు. అయితే అది ఎలాగా అనుకుంటున్నారా..? మరి ఇంకేమీ ఆలస్యం చేయకుండా దానిని చూసి మీరు కూడా మీ ఇంట్లో ప్రయత్నం చేయండి. దీంతో మీరు ఎంతో సులువుగా వెల్లుల్లిని కట్ చేసుకోవచ్చు. అలాగే తొక్క కూడా తీసుకో వచ్చు.కాబట్టి ఈ సులువైన పద్ధతిని మీరు చూసి అనుసరించండి. దీనితో మీరు ఎంతో ఈజీగా తొక్క తీసుకో వచ్చు. వెల్లుల్లి పై తొక్క తీయడానికి చాలా ఓపిక కావాలి అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. కానీ ఓపిక కాదండి మీకు కావాల్సింది ట్రిక్స్. మీరు కనుక ఈ చిన్న చిన్న



చిట్కాలను పాటిస్తే ఎంతో సులువుగా వెల్లుల్లి తొక్క తీసేయొచ్చు.వైరల్ అవుతున్న వీడియోలో నెయిల్ కట్టర్ తో కొత్త టెక్నిక్ ఉపయోగించి వెల్లుల్లి పొట్టును తీశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో కెండల్ షెరెల్లే ముర్రే (ఏ%నివఅఖుశ్రీశ్రీ.ం.ఎబతీతీఖు౧%) పోస్ట్ చేసిన ఈ వీడియో 54.2 మిలియన్ల వీక్షణలు మరియు 1.2 మిలియన్ లైక్‌లను పొందింది. వెల్లుల్లి పొట్టును చాలా తేలిగ్గా.. త్వరగా తీయడానికి ఈ టెక్నిక్ చాలా ఉపయోగపడుతుంది. దీనితో చూసిన ప్రతి ఒక్కరూ అబ్బా ఇంత సింపుల్ ఆ...? అని అనుకుంటున్నారు. షేర్ చేసిన వీడియో ప్రకారం వెల్లుల్లి కట్ చేస్తే ఎవరైనా క్షణాల్లో వెల్లుల్లిని తొక్క తీసేస్తారు.

ముందుగా ఒక వెల్లుల్లిని తీసుకొని దానిని నీటిలో ఉంచారు. తరువాత ముచికను తొలగించారు, ఆ తరువాత నెయిల్ కట్టర్ ఉపయోగించి.. పొట్టు తీశారు. ఇది చాలా తొందరగా .. ఎలాంటి ఇబ్బంది లేకుండా వెల్లుల్లి పొట్టును తీశారు. ఇన్‌స్ట్రాగ్రామ్ లో ఈ వీడియో పోస్ట్ చేసిన వెంటనే వైరల్ అయింది. దీనిపై స్పందించిన నెటిజన్లు ఈ కొత్త టెక్నిక్‌ను గేమ్ ఛేంజర్ గా భావించారు, ఈ పద్ధతిని కొంతమంది సంతోషించారు.. మరికొంతమంది వ్యంగ్యంగా కామెంట్ చేశారు. ఇది సాధారణ వంట సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను కోరుకునే విస్తృత ధోరణిని ప్రతిబింబిస్తుంది. వంటగది సామర్థ్యాన్ని పెంపొందించడం చాలా మందికి ప్రాధాన్యతగా మిగిలిపోయినందున, ఇటువంటి పద్ధతులు గృహ వంటల మధ్య దృష్టిని ఆకర్షించడానికి మరియు సంభాషణలను ప్రాంప్ట్ చేయడానికి అవకాశం ఉంది..

పైగా మీకు ఎంతో టైం కూడా సేవ్ అవుతుంది. సాధారణంగా వెల్లుల్లిపాయ ని కట్ చేసుకోవాలి అంటే చాలా టైం పడుతుంది. కానీ ఒక్క నిమిషం కంటే తక్కువ సమయం లోనే ఈ పద్ధతిని ఉపయోగించి మొత్తం వెల్లుల్లి పాయలు అన్ని కూడా మనం కట్ చేసుకో వచ్చు. ఎంత సింపుల్ గా ఉందంటే చాలా వెంటనే చేసుకోగలిగే అంత సింపుల్ గా ఉంటుంది. . ఎవరైనా ఎంతో సింపుల్ గా కేవలం నెయిల్ కట్టర్ ఉపయోగించి వెల్లుల్లి పొట్టు తీశారు.

# ఉరకలేస్తున్న మేడ్చల్ పెద్ద చెరువు అలుగు..



**హైదరాబాద్ పెన్ పవర్:**భారీ వర్షాలు కురవడంతో మేడ్చల్ పెద్ద చెరువు అలుగు ఉరకలేస్తుంది. భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పరుగులెత్తడంతో మేడ్చల్ పెద్ద చెరువుకి వరద ప్రవాహం జోరందుకుంది. మేడ్చల్ పెద్ద చెరువు అలుగు పారుతు ఉదృతంగా ప్రవహిస్తుంది. అయినా అక్కడ ఎలాంటి ప్రమాద సూచొకలు కాని,,బారీకేడ్లు కాని ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మేడ్చల్ పెద్ద చెరువు అలుగు పారి, మేడ్చల్ నుంచి షామీర్‌పేట్ వెళ్లే రోడ్డు కిష్టాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఓ వాహన దారుడు అదుపు తప్పి పడపోయే ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. వాహనదారులు భారీగా వస్తున్న నీటి నుండే వెల్లడంతో ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో భయంతో ప్రయాణిస్తూ. ద్విచక్ర వాహనా దారులు భయం భయంతో వాగు దాటుతున్నారు. ఇప్పటికైనా భారీ కేడ్లు ఏర్పాటు చేసి వరద తగ్గే వరకు వాహనా దారులు వెళ్లకుండా చూడాలని కోరుతున్నారుమేడ్చల్ పట్టణంలోని పెద్ద చెరువు అలుగు పారే వాగుపై పాత వంతెన ఒక పక్క భాగం పాక్షికంగా కూలిపోయింది. భారీ వర్షాలతో అలుగు ప్రవాహానికి వంతెనకు బీటలువారాయి. వంతెన కింది భాగంలో పెద్దఎత్తున పెచ్చులూడి పైనుంచి లోపల వైపు పూడ్చుకుపోయి పెద్ద గుంతలా మారింది. అలుగు మరింత ఉధృతంగా ప్రవహిస్తే వంతెన మొత్తం కుప్పకూలే ప్రమాదం లేకపోలేదు. కాగా, జాతీయ రహదారిపై చేపడుతున్న పనుల కారణంగా పట్టణంలో ప్రవేశించే వాహనదారులు చెక్‌పోస్టు నుంచి నేరుగా పెద్ద చెరువు కట్ట మీద నుంచి పట్టణంలోకి ప్రవేస్తున్నారు. దాంతో కట్టపై వాహనాల రాకపోకలు పెరిగి శిథిలావస్థకు చేరిన వంతెన పై నుంచి ఎక్కువ వాహనాలు వెళితే అది కూలే స్థితికి చేరుకుంటుందని స్థానికులు వాపోతున్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు : ఏ రోజు ఎలా పూజించాలి.. నైవేద్యం ఏమి పెట్టాలో తెలుసా..



**హైదరాబాద్ పెన్ పవర్:**మన సంప్రదాయంలో ముచ్చటగా మూడు నవరాత్రి ఉత్సవాలు చేసుకుంటాం. మొదటివి చైత్రమాసంలో వచ్చే వసంత నవరాత్రులు . రెండోవి భాద్రపదంలో గణపతి నవరాత్రులు, మూడోవి ఆశ్వయుజంలో శరన్నవరాత్రులు. అయితే పల్లెపల్లెలో వినాయక నవరాత్రులు వైభవంగా జరుగుతాయి. అయితే, ఈ ఉత్సవాలను ఆర్భాటంగా చేయడం కన్నా, శాస్త్రీయంగా నిర్వహించడం వల్ల ఏకదంతుడి అనుగ్రహం లభిస్తుంది. గణపతి నవరాత్రుల్లో ఏ రోజు ఏ అవాతర వినాయకుడిని ఆవాహన చేయాలి... దాని విశిష్టత ఏంటి.. ఏ పదార్ధం నైవేద్యం సమర్పించాలి అనే విషయాలను పూర్తిగా తెలుసుకుందాం. . . .

1వ రోజు ( భాద్రపద శుద్ధ చవితి) .. వరసిద్ధి వినాయకుడి ఆవాహన చేసి పూజించి ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించాలి. ఇంటింటా వినాయక పూజ చేసుకోవాలి. వ్రతకల్పంలో భాగంగా పూజ పూర్తయ్యాక శమంతక ఉపాఖ్యానం వినాలి. చవితినాటి చంద్రుణ్ని చూసినవారికి నీలాపనిందలు కలుగుతాయన్న శాపం నుంచి బయటపడటం కోసం ఈ కథ చదువుకుని అక్షతలు తలమీద వేసుకోవాలి. అక్షతలను మనమే ధరించాలి తప్ప, భగవంతుడిపై వేయకూడదు. ఒక్కరోజు కార్యక్రమం నిర్వహించుకునే వారికి ఈ కథ చాలు. నవరాత్రులు జరిపేవారు మాత్రం ఒక్కో రోజు ఒక్కో అవతారాన్ని ఆవాహన చేసి పూజించాలి.

2వ రోజు(భాద్రపద శుద్ధ పంచమి).. వికట వినాయకుడిని పూజించాలి. లంబోదరశ్చ వికటో' అని వినాయకుడి షోడశ నామాలను స్మరించాలి. స్వామిని వికట వినాయకునిగా ఆవాహన చేసి పూజలు చేసి అటుకులను నైవేద్యంగా సమర్పించాలి. కామాసురుడు మయూరరూపం ధరించి, లోకమంతటినీ కామంతో ప్రభావితం చేస్తూ%ొ% గణపతిని కూడా లొంగదీసుకోవడానికి ప్రయత్నించాడు. గణపతి ఆ మయూరాన్ని అణచివేసి దానిని అధిరోహించాడు. నెమలిపై విహరిస్తున్న స్వామిని చూసి దేవతలు, మునులు, 'మయూరవాహనా! వికట వినాయకా!' అని స్తుతించారు. అటుకులు నివేదించి స్వామిని తృప్తి పరిచారు. రెండోనాటి పూజ ద్వారా సమాజం దుష్ట కామాన్ని వీడాలి.

3వ రోజు (భాద్రపద శుద్ధ షష్ఠి)... లంబోదర వినాయకుడిని పూజించి పేలాలను నైవేద్యంగా సమర్పించాలి. క్రోధాసురుణ్ని వధించిన లంబోదరుడిని మూడోనాడు షోడశోపచారాలతోనూ, అష్టోత్తర శతనామావళితో గానీ, సహస్ర నామావళితోనూ పూజించాలి. . శుక్రాచార్యుని నుంచి సూర్యమంత్రం పొంది ఘోరమైన తపస్సు చేశాడు. ముల్లోకాలనూ జయించే శక్తిని, మృత్యురాహిత్యాన్ని, లోకప్రసిద్ధిని వరాలుగా పొందాడు. ఆవేశపురిని రాజధానిగా చేసుకున్నాడు. అతని భార్య ప్రీతి. క్రోధాసురుడు కూడా మూషికాసురునికి సన్నిహితుడై లోకాలను పీడించసాగాడు. దాంతో దేవతలు, మునులు లంబోదరుడిని ఆశ్రయించగా, ఆయన క్రోధాసురుని పీచమణిచాడు. క్రోధాసురుడు లంబోదరుడిని శరణువేడాడు. ఆయన అనుగ్రహించాడు. దుష్టశిక్షణాదులందు తప్ప నీవు లోకంలోకి రావద్దని ఆదేశించి, క్రోధుని తన నేత్రాల్లో ఇమిడి పొమ్మన్నాడు. ఈ క్రోధుని కారణంగా ప్రజలు కార్యాకార్య విచక్షణ కోల్పోతారు. కాబట్టి ఎవ్వరూ వాని ప్రభావానికి లోను కావద్దని లంబోదర గణపతి మనుషులను హెచ్చరించాడు. మూడవరోజుపూజతో భక్తులు క్రోధాన్ని విడిచిపెట్టడం కర్తవ్యం.

4వ రోజు (భాద్రపద శుద్ధ సప్తమి) .. నవరాత్రుల నాలుగోరోజున గణపతిని గజానన వినాయకుడిగా పూజించాలి. లోభాంతకుడయిన గజాననుడికి చెరకుగడ నివేదన చేయాలి. విశ్వబ్రహ్మ కుమారుడైన కుబేరుడు తన మారుసోదరుడైన రావణాసురుడి కారణంగా లంకకు దూరమవుతాడు. లోభాసురుడు శివుడి గురించి తీవ్రమైన తపస్సు చేసి అజేయ వరాలు పొందుతాడు. లాలస అనే కన్యను వివాహమాడతాడు. దుష్టబుద్ధితో మునిగణాన్ని పీడిస్తే వారు రైభ్యుడనే మునిని ఆశ్రయిస్తారు. ఆయన గజానన వినాయకుడిని ప్రార్థించమన్నాడు. వారు అలా చేయగా గజాననుడు అనుగ్రహిస్తాడు. శివ, శుక్రాచార్యుల చేత తనను గురించి ఆ రాక్షసుడికి చెప్పిస్తాడు. దాంతో లోభాసురుడు గజాననుడి శరణు వేడాడు. గజానన వినాయకుడు లోభుడిని పాతాళానికి పొమ్మని ఆదేశిస్తాడు. ధర్మవిరుద్ధం కాని లోభం ప్రమాదకారి కాదని భక్తులకు వివరించాడు. నాలుగోరోజున గజానన వినాయకుడి పూజ పరిపూర్ణత లోభం విడిచిపెట్టడమే.

5వ రోజు ( భాద్రపద శుద్ధ అష్టమి).. మహోదర వినాయకుడిని గణపతి నవరాత్రిళ్లలో ఐదవరోజున పూజించి నివేదనగా కొబ్బరి కురిడిని సమర్పించాలి. శుక్రాచార్యునికి మోహాసురుడనే ప్రియశిష్యుడు ఉండేవాడు. గురువు అతనికి సూర్యోపాసన విధానం తెలిపి, మహాశక్తిమంతుడిని చేశాడు. అతను మదిర అనే రాక్షసకన్యను పెండ్లాడతాడు. మూషికాసురుడు మోహాసురుణ్ని గణపతితో యుద్ధం చేయడానికి ప్రేరేపిస్తాడు. ముందుగా తన చెరనుంచి గంధర్వ వనిత చిత్రాంగిని విడిపించినందువల్ల ఆ గంధర్వలోకాన్ని మోహంలో ముంచేయాల్సిందిగా చెబుతాడు. మోహాసురుడు అలాగే చేస్తాడు. ఇదంతా గమనించిన చిత్రాంగదుడు అనే గంధర్వరాజు దీనికంతటికీ మూలకారణం మూషికాసురుడే అని గ్రహిస్తాడు. సాటి గంధర్వులతో ప్రవాళ క్షేత్రానికి వెళ్లి, ప్రవాళ గణపతిని పూజిస్తాడు. గణపతి వారందరికీ ధైర్యం చెప్పి తన మాయాశక్తితో మోహాసురుడి ముందు నిలిచాడు. భ్రాంతి తొలగిన మోహాసురుడు మహోదర గణపతి పాదాలపై పడతాడు. నన్ను నీలో కలుపుకోవాల్సిందని వేడుకుంటాడు. అతని కోరికను మన్నించిన గణపతి మోహాసురునిపై దివ్యాస్త్ర ప్రయోగం చేయడంతో అతనిలో మోహం అంతమవుతుంది. ఆ రాక్షసుని దేహం నుంచి జ్యోతి వెలువడి మహోదర గణపతిలో చేరుతుంది. కాబట్టి అయిదోనాటి పూజ పరమార్థం మోహాన్ని వీడి సద్గతికి అర్హులం కావడమే.

6వ రోజు (భాద్రపద శుద్ధ నవమి) ... ఏకదంత వినాయకుడిని ఆరవరోజు పూజించి నువ్వులు/ నువ్వులతో చేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి. దేవతలు, రుషులకు అభయమిచ్చి ఏకదంతుడు సింహ వాహనాన్ని అధిరోహిస్తాడు. మదాసురునితో పోరుకు నిలిచాడు. సింహం ఆ అసురునిపై లంఘించి, వాడి గొంతును నోట కరుచుకుంటుంది. ఏకదంతుడు తన పాదాన్ని అసురుడి గుండెపై మోపాడు. ఆ పాదస్పర్శతో మదాసురుడి మదం అణిగి ఏకదంత గణపతిని శరణువేడాడు. గణపతి వాడికి అభయమిచ్చి, ధర్మ విరుద్ధంగా ప్రవర్తించవద్దని బుద్ధిచెప్పి, పాతాళానికి పంపుతాడు. ఆరోరోజుపూజకు పరిపూర్ణత మనలోని మదాన్ని విడిచిపెట్టడమే.


7వ రోజు( భాద్రపద శుద్ధ దశమి) ...వక్రతుండ వినాయకుడిని ఏడవరోజు పూజించి అరటి పండ్లతో పాటు ఇతర రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించాలి. మూషికాసురుడు మత్సరాసురుడిని గణపతిపై పోరుకు ప్రోత్సహిస్తాడు. ఆ అసురుడు సింహరూపం పొంది, గణపతి మీదికి దూకగా వినాయకుడు తన దేహాన్ని విపరీతంగా పెంచాడు. తన తొండంతో మత్సర సింహాన్ని చుట్టి ఎత్తి గిరగిరా తిప్పి నేలకు కొట్టేంతలో ఆ అసురుడు గణపతిని శరణు వేడుతాడు. వక్రతుండ గణపతి కనికరించి, ఆ మత్సర సింహాన్ని నేలకు జార్చి దానిని వాహనంగా చేసుకున్నాడు. ఏడవరోజు పూజకు పరిపూర్ణత మాత్సర్య గుణాన్ని వీడటమే.

8వ రోజు (భాద్రపద శుద్ధ ఏకాదశి) ... విఘ్నరాజ వినాయకుడిని ఎనిమిదవరోజు పూజించి సత్తుపిండిని నైవేద్యం పెట్టాలి. విఘ్నరాజ గణపతిగా సాక్షాత్కరించిన వినాయకుడు తన వక్రతుండాన్ని బాగా పెంచి, ముల్లోకాలలో వ్యాపించిన మమతాసురుడి విష వాయువులను పీల్చేశాడు. విఘ్నరాజ గణపతి ఉచ్ఛ్వాసల ప్రభావానికి మమతాసుర సర్పంకూడా తొండంలో చొరబడింది. దానిని తన నడుము చుట్టూ చుట్టి బంధించాడు గణపతి. గట్టిగా బిగించడంతో మమతా సర్పపు పొలుసులు నుగ్గు కాగా కోరలు ఊడిపడి రక్తధారలు కారజొచ్చాయి. అసురుడు, 'గణేశా! శరణు. నీకు సోదరుడను. ప్రాణభిక్ష పెట్టు' అంటూ ప్రాధేయపడటంతో గణపతి కరుణించాడు. మమతాసురా! నీవు నాకు వాహనమై నా పాదాల చెంత ఉంటావు!' అన్నాడు. పక్షపాత బుద్ధితో కూడిన మమకారం కూడా పాపకారణమే! పైగా ముక్తికి ప్రతిబంధకం అవుతుంది. అలాంటి మమతను వీడి ధర్మబద్ధంగా ఉండటమే ఎనిమిదవరోజు పూజ అంతరార్థం.

9వ రోజు (భాద్రపద శుద్ధ ద్వాదశి) .. ధూమ్రవర్ణ వినాయకుడిని చివరి రోజు తొమ్మిదవ రోజు ఆవాహన చేసి అర్చించి.. నేతి అప్పాలను నివేదనగా సమర్పించాలి. . ధూమ్రవర్ణ గణేశుడు తన చేతిలోని పాశాన్ని అహంకారునిపై ప్రయోగిస్తాడు. దానితో ఆ రాక్షసుడి శక్తి నశించి, స్వామి శరణాగతుడయ్యాడు. గణేశుని అర్చించే వారి జోలికి రానని చెప్పి, ధూమ్రవర్ణ వినాయకుడి ఆదేశంతో పాతాళ లోకానికి వెళ్లిపోతాడు. ఈ తొమ్మిదోనాటి పూజకు పరిపూర్ణత అహంకారాన్ని విడిచిపెట్టడమే.

# గ్రూప్ 3 ఎడిట్ ఆప్షన్.. లాస్ట్ డేట్ సెప్టెంబర్ 6

**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రూప్ 3 ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇదే చివరి అవకాశం..అప్లికేషన్లలో ఏవైనా సవరణలు ఉంటే ఆన్ లైన్ లో దరఖాస్తు ఫారం దిద్దుబాటుకు గడువు ఒకరోజు మాత్రమే మిగిలిఉంది..సెప్టెంబర్6తో గ్రూప్ –3 ఎడిట్ ఆప్షన్ గడువు ముగుస్తుంది..కాబట్టి దరఖాస్తు ఫారంలో ఏవైన సవరణలు ఉంటే వెంటనే ఆన్ లైన్ ద్వారా దిద్దుబాటు చేసుకోవాలి. అభ్యర్థులు పేరు, జెండర్, పుట్టిన తేది, సంఘం, నాన్ క్రీమీలేయర్ స్థితి, PWD కేటగిరీ, వైకల్యం శాతం, స్క్రైబ్/కాంపెన్సేటరీ సమయం , స్థానికత, స్పోర్ట్ కోటా వంటి వివరాలు తప్పనిసరిగా చెక్ చేసుకొని తప్పులుంటే సరిదిద్దుకోవాలి.



# సింహరాశిలోకి బుధుడు.. ఏ రాశి వారికి ఎలా ఉంటుందంటే...

**హైదరాబాద్ పెన్ పవర్:**సెప్టెంబర్ నెలలో చాలా ముఖ్యమైన గ్రహాలు సంచరించబోతున్నాయి. అందులో బుధుడి సంచారానికి ప్రత్యేక స్థానం ఉంది. అంతేకాదు సెప్టెంబర్ నెలలో బుధ గ్రహం రెండు సార్లు ప్రయాణిస్తుంది. సెప్టెంబర్ 4 వ తేదీన బుధుడు సింహ రాశిలోకి ప్రవేశించాడు. సూర్యునికి సంబంధించి సింహ రాశిలోకి బుధుడు ప్రవేశించడం వల్ల 6 రాశుల వారికి అద్భుతమైన శుభ ఫలితాలు కలుగుతాయి. అయితే ఆ అదృష్ట రాశులు ఎవరో తెలుసుకుందాం..

బుధుడు సెప్టెంబర్ 23వ తేదీ వరకు సింహ రాశిలో ఉంటాడు. ఆ తర్వాత అది కన్యా రాశిలోకి ప్రవేశిస్తుంది. జ్యోతిషశాస్త్రంలో గ్రహాల సంచారాలు చాలా ముఖ్యమైనవిగా పరిగణించబడతాయి. గ్రహాల సంచారం రాశులను ప్రభావితం చేస్తుందని నమ్ముతారు. వేద పంచాంగం ప్రకారం.. బుధుడు, మేధస్సు దేవుడు తన రాశిని మార్చుకుని సింహ రాశిలోకి ప్రవేశిస్తాడు. జ్యోతిష్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. దీనివలన వృషభరాశి,మిథున రాశి,కర్కాటక రాశి,సింహ రాశి,వృశ్చిక రాశి, మకర రాశి వారు ఈ కాలంలో విశేష ప్రయోజనాలను పొందుతారు.

**మేషరాశి:** బుధుడు సింహరాశిలో ఉండటం వలన ఆదాయం దిన దినాభివృద్ధి చెందుతుంది. కొన్ని ముఖ్యమైన ఆర్థిక సమస్యలు, వ్యక్తిగత సమ స్యల నుంచి విముక్తి లభిస్తుంది. గతంలో ఆగిపోయిన పెండింగ్ పనులన్నిటినీ పూర్తి చేస్తారు. అదనపు ఆదాయానికి మార్గాలు లభిస్తాయి. మనసు చాలావరకు ప్రశాంతంగా ఉంటుంది. న్యాయ పరమైన కేసుల్లో విజయం లభిస్తుంది. ఉద్యోగాల్లో ఉన్నవారికి పదోన్నతి లేదా వేతన పెరుగు దలకు అవకాశం ఉంటుంది. నిరుద్యోగులకు ఆశించిన ఉద్యోగం లభించే అవకాశం ఉంది

**వృషభ రాశి:** వృషభ రాశి వారికి ఈ బుధ సంచారం.. ఇల్లు మరియు భూమికి సంబంధించిన విషయాలలో పురోగతి ఉంటుంది. ఇంకా ఈ రాశివారికి ఇలాంటి వారికి ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరే అవకాశాలున్నాయి. ఆదాయం పెరుగుతుంది. వృత్తిలో పురోగతి ఉంటుంది. తల్లిదండ్రుల నుండి ఆనందాన్ని పొందుతారు.అయితే ఆరోగ్య పరంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

**మిథున రాశి:** బుధుడు సింహరాశిలో సంచారం వలన



... మిథున రాశి వారికి లాభిస్తుంది. ఈ వ్యక్తులు కీర్తిని పొందుతారు. పురోగమిస్తారు. శ్రమ ఫలాలను పొందుతారు. ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుంది. కుటుంబ సభ్యులతో సంబంధాలు మెరుగుపడతాయి.

**కర్కాటక రాశి:** సింహరాశిలో బుధ గ్రహ సంచారం వలన కర్కాటక రాశి వారికి వృత్తి, వ్యాపారంలో లాభిస్తుంది. ఈ వ్యక్తులు వ్యాపారంలో బాగా రాణిస్తారు. దీని కారణంగా చాలా ఆర్థిక ప్రయోజనాలను పొందుతారు. మీ శక్తితో చాలా కీర్తిని పొందుతారు. కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన సమయం. విదేశీ ప్రయాణాలు కలసి వస్తాయి. ఉద్యోగంలో ఊహించని మార్పులు కలిగే అవకాశం ఉంది.

**సింహ రాశి:** బుధుడు సంచరిస్తూ సింహ రాశిలోకి సంచారం వలన కష్టానికి తగిన ప్రతిఫలాన్ని పొందే సమయం ఇది. ఈ సమయంలో కష్టపడి పని చేస్తారు . ప్రతిఫలంగా లాభాలను పొందుతారు. సింహ రాశి స్త్రీలకు ఈ సమయం అనుకూలం. వృత్తిలో పురోగతి ఉంటుంది. ఈ రాశిలో బుధుడు ప్రవేశించినప్పటి నుంచి ఈ రాశివారి స్థితిగతుల్లో సానుకూల మార్పులు చోటు చేసుకోవడం మొదలవుతుంది. పట్టిందల్లా బంగారం అవుతుంది. ఆకస్మిక ధన ప్రాప్తికి కూడా అవకాశం ఉంది. ప్రముఖులతో లాభదాయక పరిచయాలు పెరుగుతాయి. వ్యక్తిగత సమ స్యల నుంచి చాలావరకు విముక్తి లభిస్తుంది. ఉద్యోగంలో అధికార యోగం పడుతుంది. వృత్తి, వ్యాపారాలకు బాగాడిమాండ్ పెరుగుతుంది. అనారోగ్య సమస్యల నుంచి బయటపడే అవకాశముంది.

**కన్యారాశి:** సింహరాశిలో బుధుడి సంచారం.. కన్యారాశి వారికి శుభప్రదంగా ఉంటుంది. వ్యాపారం చేసే వారికి లాభాలు ఎక్కువగా దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. విదేశాలకు వెళ్లాలని ప్రయత్నించే వారికి సత్ఫలితాలు ఉంటాయి. చేసే ప్రయాణాలు ఫలవంతం అవుతాయి. ఆర్థిక పరంగా మిశ్రమ ఫలితాలు ఉంటాయి.

**తులారాశి:** బుధుడు.. సింహరాశిలో ఉన్న ఈ కాలంలో తులా రాశి వారికి కలిసి వస్తుంది. వ్యాపారాల్లో ఆదాయం భారీగా పెరిగే అవకాశం ఉంది. వృత్తిపరమైన విషయాలు గతం కంటే మెరుగ్గా ఉంటాయి. కష్టపడి చేసిన పనులు సఫలీకృతమవుతాయి. ఈ కాలంలో వీరు తీసుకునే నిర్ణయాలు మంచి ఫలితాలను ఇస్తాయి. ఉద్యోగులకు కూడా ఇది మంచి సమయం.

**వృశ్చిక రాశి:** సింహరాశిలో.. బుధ సంచారం వృశ్చిక రాశి వారికి వారి వృత్తిలో లాభిస్తుంది. పనిలో మంచి సమయం ఉంటుంది. సంతోషంగా మరియు సంతృప్తిగా అనుభూతి చెందుతారు. జీవితంలో సౌఖ్యం, విలాసం పెరుగుతాయి.

ఈ రాశికి దశమ స్థానంలో బుధ సంచారం వల్ల ఉద్యోగపరంగా ప్రాధాన్యం పెరుగుతుంది. ఉద్యోగ జీవితంలో ప్రతిభా పాటవాలు బాగా వెలుగులోకి రావడం,మంచి గుర్తింపు లభించడం వంటివి జరుగుతాయి. నిరుద్యోగులకు సొంత ఊర్లోనే ఆశించిన ఉద్యోగం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాలు కొత్త పుంతలు తొక్కుతాయి. ఆదాయం దిన దినాభివృద్ధి చెందుతుంది. అనేక విధాలుగా రాబడిపెరిగే అవకాశం ఉంది. ఆరోగ్యం మెరుగుపడడం మొదలవుతుంది. మంచి పరిచయాలుఏర్పడతాయి.

**ధనస్సురాశి:** సింహరాశిలో బుధుడి సంచారం ధనస్సు రాశి వారికి అదృష్టాన్ని పెంచుతుంది. ఈ కాలంలో వీరికి ధనప్రయోజనాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆస్తివ్యవహారాల్లోనూ సానుకూలంగా ఉంటుంది. ఈ కాలంలో పుణ్యక్షేత్రాలకు వెళ్లవచ్చు. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ రాశికి భాగ్య స్థానంలో దశమాధిపతిగా బుధుడి సంచారం వల్ల విదేశీ అవకాశాలు ఎక్కువగా అంది వస్తాయి. నిరుద్యోగులకే కాక, ఉద్యోగులకు కూడా విదేశాల నుంచి ఆఫర్లు అందుతాయి. పెళ్లి ప్రయత్నాల్లో విదేశీ సంబంధం ఖాయమవుతుంది.వృత్తి, ఉద్యోగాల రీత్యా విదేశాలు వెళ్ల వలసి వస్తుంది. ఉద్యోగంలో శుభపరిణామాలు చోటు చేసుకుంటాయి. వృత్తి, వ్యాపారాల్లో కార్య కలాపాలతో పాటురాబడి కూడా బాగా పెరుగుతుంది. దాంపత్యంలో అన్యోన్యత పెరుగుతుంది.

**మకర రాశి:** బుధ సంచారం వలన మకర రాశి వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. మేధోపరంగా బలంగా ఉంటారు. ఇది సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. వ్యాపారంలో దీని నుండి చాలా లాభాలను పొందుతారు.

**కుంభం:** కుంభరాశి వారికి బుధ సంచారం కూడా చాలా శుభప్రదం. ఈ రాశి వారికి ఈ కాలం చాలా మంచిది. ఈ కాలంలో కుంభ రాశివారి ఆర్థిక స్థితి బాగుంటుంది. అప్పులు తీరతాయి. జీవితంలో చాలా పెద్ద మార్పులు కనిపిస్తాయి. వారికి ఉన్న అప్పులు తీరడంతో పాటు.. రావాల్సిన డబ్బులు తిరిగి వచ్చేస్తాయి. కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉంది. సీనియర్ల సహాయం అందుతుంది. విద్యార్థులకు కూడా మంచి సమయం. ఈ కాలంలో కెరీర్‌లో విజయాలు, ప్రమోషన్‌లు అందుకుంటారు.

**మీనరాశి: బుధుడు ..** సింహరాశిలో ఉన్నప్పుడు మీన రాశి వారు ఉద్యోగాన్ని జాగ్రత్తగా నిర్వహించడం అవసరం కావచ్చు. మీరు ఎక్కువ అవకాశాలు, సంతృప్తి కోసం కెరీర్ మార్పును పరిగణించవచ్చు. ఈ సమయంలో చెల్లింపులు, పెట్టుబడుల ద్వారా గణనీయమైన ఆర్థిక లాభాలకు అవకాశం ఉంది. మీ జీవిత భాగస్వామితో మీ సంబంధం నైతిక సూత్రాల ఆధారంగా బలపడుతుంది.

# నేనూ ఆదివాసీ బిడ్డనే! .. దోషులకు కఠిన శిక్ష పడేలా చూస్తాం: మంత్రి సీతక్క

మహిళా మంత్రిగా నాపైనే బాధ్యత ఎక్కువ

నిందితుడిపై అట్రాసిటీ కేసు పెట్టి అరెస్ట్ చేశాం

తక్షణ సాయం కింద రూ. లక్ష ఇస్తే తప్పు పడతారా?

మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్ పెన్ పవర్:**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆటోడ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆదివాసీ మహిళ కేసులో దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. కాగా విపక్ష నేతల విమర్శలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఆదివాసీ ఆడబిడ్డనేనని, అలాగే మహిళా మంత్రిగా తనపై మరింత ఎక్కువ బాధ్యత ఉందని వెల్లడించారు. ఆదివాసీ ఆడబిడ్డపై దాడి జరిగిందని తెలియగానే ప్రభుత్వం వెంటనే స్పందించిందని గుర్తుచేశారు. బాధితురాలికి అండగా నిలిచామని వివరించారు. దాడి ఘటనను పక్కదారి పట్టించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదన్నారు. ఎవరూ అనుమానించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటికే నిందితుడిని అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశామని, దోషులకు కఠినంగా శిక్షపడేలా చేయడం తమ బాధ్యత అన్నారు. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తక్షణ సాయం కింద రూ. లక్ష ఇస్తే దాన్ని కూడా తప్పు పడతారా? అని మండిపడ్డారు. దాడికి మతం రంగు పులమాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, మతకొట్లాటలు జరిగేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాగా గాయపడిన ఆదివాసీ మహిళకు గాంధీ ఆస్పత్రిలో రూ. లక్ష చెక్కు అందజేసిన సీతక్క, వైద్యులను చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.

